కంటోన్మెంట్ ఏకగ్రీవానికి సహకరించాలి

– బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంఎన్ శ్రీనివాస్

కంటోన్మెంట్, మార్చి 4: సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నిక ఏకగ్రీవానికి కాంగ్రెస్ సహకరించాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎంఎన్ శ్రీనివాస్ కోరారు. గతంలో మాదిరిగా సంప్రదాయ పద్ధతిని కాంగ్రెస్ పార్టీ పాటించాలన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌తో పాటు బీజేపీ సహా ఇతర పార్టీలు మానవత్వంతో ఆలోచించి వ్యవహరించాలని ఎంఎన్ శ్రీనివాస్ అన్నారు. దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత కుటుంబంలోని ఒకరిని ఎమ్మెల్యేగా ఏకగ్రీవంగా ఎన్నుకునే విషయంలో పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో పోటీ చేయకుండా బీఆర్ఎస్‌కు సహకరించాలని, బీజేపీ సైతం అదే బాటలో నడిచి సంప్రదాయాలను గౌరవించాలని శ్రీనివాస్ పేర్కొన్నారు.

వడ్డీపై 90 శాతం రాయితీ

కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,మార్చి4: జీహెచ్ఎంసీ ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ రాయితీ కల్పిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు. ప్రభుత్వం ప్రజల కోసం ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ నెల 31 వరకు చివరి తేదీ ఉందని కార్పొరేటర్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

కవాడిగూడ: డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సోమవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని ఈ సేవా వద్ద రూ. 12 లక్షలు, ఫుల్‌బాగ్‌లో రూ. 5 లక్షలు, అంబేద్కర్ నగర్‌లో రూ. 10 లక్షలతో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

డిజిటల్ తరగతుల నిర్వహణకు పెద్దపీట

మంత్రి పొన్నం ప్రభాకర్

అమీర్‌పేట్, మార్చి 4: ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తరగతి గదుల్లో డిజిటల్ వ్యవస్థలను అందుబాటులోకి వస్తున్నాయని, విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని కార్పొరేట్‌కు దీటుగా మంచి ఫలితాలు సాధించాలన్నారు. సోమవారం ఉదయం బల్కంపేటలో రూ. 16 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా అమీర్‌పేట్ డీకే రోడ్డులోని ప్రభుత్వ బాలికల పాఠశాలకు రూ. 52.25 లక్షలు, అదే ఆవరణలోని ఉన్నత పాఠశాలకు రూ. 89.97 లక్షల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. డీకే రోడ్డు ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా చొరవ తీసుకురావాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.

ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. డీకే రోడ్డు ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన జరగాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం అత్యధిక నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, డీఈవో రోహిణి, కార్పొరేటర్ కేతినేని సరళ, మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

డీకే రోడ్డులోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ తదితరులు

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తాం

బన్సీలాల్‌పేట్, మార్చి 4 : మాతా, శిశు సంరక్షణ కోసం పనిచేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని న్యూబోయిగూడ గొల్లకొమరయ్య కాలనీలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డితో కలిసి పారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్న అంగన్‌వాడీల సేవలను ఆయన అభినందించారు. అనంతరం ఎస్సీఆర్పీఎస్ నూతన సంవత్సర డైరీని అధ్యక్షుడు సుదర్శన్‌బాబు మంత్రి ప్రభాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర రావు, సీడీపీఓ సునంద, సూపర్‌వైజర్ హరిప్రియ,అంగన్‌వాడీ టీచర్ రూత, వర్కర్ పద్మమ్మ, గొల్ల కొమరయ్య కాలనీ అధ్యక్షుడు కేఎం.కృష్ణ, కార్యదర్శి నర్సింగ్‌రావు, సభ్యులు పాల్గొన్నారు.

బోయిగూడలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, చిత్రంలో మంత్రి ప్రభాకర్

శ్మశానవాటిక పనులు పూర్తిచేయాలి

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్‌లో శ్మశానవాటిక పనులపై అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, మార్చి 4: బేగంపేట్‌లోని ముస్లిం గ్రేవ్‌యార్డ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఓల్డ్ కస్టమ్స్ బస్తీలోని గ్రేవ్‌యార్డ్‌ను సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేవ్‌యార్డ్ ఏర్పాటు స్థానిక ముస్లింల ఎన్నో సంవత్సరాల కోరిక అన్నారు. కలను సాకారం చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రేవ్‌యార్డ్ కోసం సుమారు 2 ఎకరాల భూమితో పాటు నిర్మాణం కోసం రూ.2.95 కోట్లను మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా ఇక్కడికి వచ్చే వారి సౌకర్యార్థం రెండు గదులతో భవనాన్ని గ్రేవ్‌యార్డ్‌కు కాంపౌండ్ వాల్‌ను నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహేశ్వరి, జీహెచ్ఎంసీ బేగంపేట్ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య, ఈఈ సుదర్శన్,జలమండలి అధికారులు వినోద్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, నరేందర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

లాస్యనందిత మృతి బాధాకరం

కంటోన్మెంట్, మార్చి 4: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం కార్ఖానా గృహలక్ష్మి కాలనీలో ఉన్న దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత నివాసంలో సోమవారం దశ దినకర్మ నిర్వహించారు.పలువురు నేతలు, ప్రముఖులు హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. లాస్యనందిత చిన్నవయస్సులోనే మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ క్రిశాంక్‌తో పాటు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, లోకనాథంతో సహా పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఉద్యమకారులు, మహిళా నేతలు, యువ నాయకులు తదితరులు హాజరయ్యారు.

దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు తదితరులు

ఓటరు నమోదుకు సహకరించాలి

పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీ సుభాష్‌రావు

సికింద్రాబాద్,మార్చి 4:సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ డీసీ సుభాష్‌రావు కోరారు.సోమవారం సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్‌ల ఏర్పాటు ప్రయత్నాలు సాగుతుందన్నారు.ఎలాంటి అభ్యంతరాలున్నా ఓటర్లు సకాలంలో ముందుకు రావాలని కోరారు. అందుకోసం పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఓటర్ల నమోదు ,ఓటింగ్ పద్ధతికి సంబంధించి ప్రత్యేక సమావేశాలతో ఓటర్లలో చైతన్యం తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్, రాజాసుందర్,మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, నగరపు శ్యామ్,నర్సింగ్‌రావు, కరుణాకర్, హేమలత,భార్గవీదేవి,సెక్షన్ ఇన్‌చార్జి భుజేందర్‌బాబు,పవన్‌కుమార్ ,జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

లాల్ బజార్ శ్రీ మహంకాళి ఆలయం స్థల పరిశీలన

లాల్‌బజార్ శ్రీ మహంకాళి ఆలయం వద్ద స్థానికుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు

బొల్లారం,మార్చి 4:కంటోన్మెంట్ ఏడో వార్డు లాల్‌బజార్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు.ఇటీవల లాల్ బజార్ శ్రీ మహంకాళి దేవాలయం ప్రాంగణ స్థలంలో మట్టి కుప్పలు వెలిసిన నేపథ్యంలో స్థానికులు దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సోమవారం దేవాదాయ శాఖ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేవాలయానికి సంబంధించిన స్థలం ఎంత వరకు ఉంది,స్థానికులు ఆరోపణ చేస్తున్న స్థలం ఎవరి పేరుమీద ఉందని డాక్యుమెంట్లు పరిశీలించిన అధికారులు దేవాదాయశాఖ పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ రెవెన్యూ అధికారులు,అసిస్టెంట్ కమిషనర్ సంధ్యారాణి,ఈఓ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు చెత్తను సేకరించాలి

ఎప్పటికప్పుడు చెత్తను సేకరించాలని శానిటేషన్ సిబ్బందికి సూచిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

సికింద్రాబాద్,మార్చి4: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలో చెత్త సమస్య తలెత్తకుండా శానిటేషన్ సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ సామల హేమ అన్నారు. సోమవారం ఉదయం అధికారులతో కలిసి శానిటేషన్ కార్మికులు , ఎస్ఎఫ్ఐలతో ఆమె సీతాఫల్‌మండిలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి డంపింగ్ చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి ఇంటికెళ్లి చెత్త సేకరించాలని శానిటేషన్ కార్మికులకు సూచించారు. కొంత మంది ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తున్నారని, వారిని గుర్తించి పైఅధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశం అనంతరం డేడ్ లాక్ బిల్డింగ్ వద్ద ఉన్న చెత్తవేసే ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సుభాష్‌రావు ,హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ,ఎస్ఎఫ్ఐలు,శానిటేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

నూతన సీవరేజీ లైన్ నిర్మించి జోషి కాంపౌండ్ వాసులకు ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ హేమ అన్నారు.సోమవారం డివిజన్ పరిధిలోని జోషి కాంపౌండ్ ప్రాంతంలో నాయకులతో కలిసి పర్యటించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పురాతనమైన సీవరేజీ లైన్‌ను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో నీటి సమస్య ఉందని కార్పొరేటర్ దృష్టికి రాగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే పద్మారావు దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామనారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు ఈశ్వర్, పాఠశాల ఇన్‌చార్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన వేళల్లోనే..ఎంట్రీ

బొల్లారం,మార్చి 4: భారీ వాహనాలు నిషేధాజ్ఞలు ఉల్లంఘించి నగరంలోకి ప్రవేశించిన భారీ వాహనాలను సోమవారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకొని బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించామని తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ మధు బాబు తెలిపారు.ఈ వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసినట్లుగా పేర్కొన్నారు.

భారీ వాహనాలు రాత్రి 11 నుంచి ఉదయం 7 వరకు మాత్రమే నగరంలోకి అనుమతి ఉందని వెల్లడించారు.

'ఓయూ అధ్యాపకులకు తక్షణమే సీపీఎస్ అమలు చేయాలి'



సమావేశానికి హాజరైన అధ్యాపకులు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 4: ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులకు తక్షణమే సీపీఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అధ్యాపకులు ఓయూ సైన్స్ కళాశాల సెమినార్ హాల్‌లో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పెన్షన్ స్కీమ్‌ను సాధించేందుకు పలు రూపాలలో ఉద్యమాలు చేస్తామని తెలిపారు. దీనిపై వర్సిటీ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. అన్ని యూనివర్సిటీలు, ప్రభుత్వ సంస్థల్లో సీపీఎస్ అమలవుతున్నదని గుర్తు చేశారు. కానీ ఓయూలో మాత్రం ఎల్ఐసీ లింక్‌డ్ పెన్షన్ విధానం అమలవుతోందని చెప్పారు. దీనిని వ్యతిరేకిస్తూ సీపీఎస్ అమలు చేయాలని అనేకసార్లు విన్నపాలు చేసినా వర్సిటీ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమన్నారు.

అధికారుల అలసత్వం వలన పదవీ విరమణ పొందుతున్న అధ్యాపకులకు ఇది శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వివిధ మార్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. చిరకాలంగా పెండింగ్‌లో ఉన్న సీపీఎస్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

సికింద్రాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్‌గా సేతి మహేశ్

సికింద్రాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్‌గా నియమితులైన సేతి మహేశ్‌ను సన్మానిస్తున్న నాయకులు

సికింద్రాబాద్, మార్చి 4: భారతీయ జనతా పార్టీ సికింద్రాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్‌గా సేతి మహేశ్ నియమితులయ్యారు.మెట్టుగూడ డివిజన్ పరిధిలోని దాతర్ కాంపౌండ్‌కు చెందిన మహేష్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి ఆయనకు ఈ పదవిని అప్పగించారు.తనకు ఆ పదవిని అప్పగించి తనపై మరింత బాధ్యతను పెంచారని మహేశ్ అన్నారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ,మహంకాళి జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

7న జరిగే ప్రార్థనా సభను విజయవంతం చేయాలి

మారేడ్‌పల్లి, మార్చి 4: ఈ నెల 7న ఎల్బీ స్టేడియంలో ప్రవక్త బజిందర్ సింగ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రార్థనా సభలను విజయవంతం చేయాలని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు గడ్డం సాల్మన్‌రాజు సోమవారం సికింద్రాబాద్ లోని ఎస్సీజీ చర్చి ఆవరణలో మాజీ డీజీపీ స్వరజ్‌జిత్ సేన్, ఆయన సతీమణి అనితాసేన్, బిషప్ మ్యాథ్యూ మీగర్, పాస్టర్ ఏసు పాదం తదితరులతో కలిసి నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పిలుపునిచ్చారు.

నేటి నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు

మారేడ్‌పల్లి, మార్చి 4: వెస్ట్ మారేడ్‌పల్లిలోని బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9 వరకు మహా శివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు వెస్ట్ మారేడ్‌పల్లి బ్రహ్మకుమారీస్ సంస్థ సికింద్రాబాద్ సబ్ ఏరియా ఇన్‌చార్జి మంజుదీదీ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. శామీర్‌పేట ఆలియాబాద్ లోని గోవింద్ శాంతి సేవ ట్రస్ట్ ప్రాంగణంలో మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

మేరెడ్డి చంద్రారెడ్డి ఆశయం కోసం ఏబీవీపీ కృషి

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 4: జాతీయ విప్లవ యువ కిశోరం స్వర్గీయ మేరెడ్డి చంద్రారెడ్డి వర్ధంతిని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విదేశీ భావజాలానికి ఆకర్షితులై దేశంలోని యూనివర్సిటీ క్యాంపస్‌లలో కమ్యూనిజం పేరుతో రాడికల్స్, తీవ్రవాదం పెచ్చరిల్లుతున్న క్రమంలో జాతీయవాద సిద్ధాంతంతో ఏబీవీపీ యూనివర్సిటీలలో స్వాతంత్ర్య తొలినాళ్లలో అడుగుపెట్టిందని గుర్తు చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాలతో అనేక ఘర్షణలు ఎదుర్కొని క్యాంపస్‌లలో సాధారణ విద్యార్థులు ప్రశాంతంగా విద్యనభ్యసించేలా ఏబీవీపీ కృషి చేసిందన్నారు. ఆ క్రమంలో ప్రాణత్యాగాలకు సైతం వెనకాడకుండా ఎదురొడ్డి పోరాడారని అన్నారు. నిర్మాణాత్మక పంథాలో వ్యక్తి నిర్మాణం ద్వారా దేశం అభివృద్ధి జరగాలని ఏబీవీపీ కోరుకుంటుందని పేర్కొన్నారు. కానీ కమ్యూనిస్టులు హింస ద్వారా రాజ్యాధికారాన్ని సాధించాలని భావిస్తున్నారని విమర్శించారు. తమ సిద్ధాంతానికి అడ్డువచ్చిన వారందరినీ అత్యంత కిరాతకంగా హత్యలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ జిల్లాల్లో నలభై మందికి పైగా ఏబీవీపీ కార్యకర్తలను కమ్యూనిస్టులు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓయూలో శాంతియుత మార్గంలో విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తూ ఏబీవీపీ నాయకుల ఆదరణను ఓర్వలేని రాడికల్స్, నక్సలైట్లు విద్యార్థి నాయకులు కృష్ణవర్ధన్, మేరెడ్డి చంద్రారెడ్డిలను దారుణంగా కాల్చి చంపారని వాపోయారు. నేడు ఏబీవీపీ దేశంలో అత్యంత ప్రభావశీలంగా పనిచేస్తూ యూనివర్సిటీ, కళాశాల క్యాంపస్‌లలో దేశభక్తులను తయారు చేస్తుందన్నారు. మేరెడ్డి చంద్రారెడ్డి ఆశయం కోసం ఏబీవీపీ కృషి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ గ్రేటర్ హైదరాబాద్ మహానగర ప్రముఖ్ డాక్టర్ రామకృష్ణ, స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కమల్ సురేశ్, నాయకులు హరిప్రసాద్, రాజు, శ్రీధర్, గణేశ్‌సాగర్, విక్రమాదిత్య, అల్లూరి ప్రశాంత్, మనీశ్, విష్ణు, వెంకట శివ, అర్జున్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థి నేతలు

'ఆవిర్భావ సభను విజయవంతం చేయండి'

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 4: ఈ నెల 6న నిర్వహించనున్న తెలంగాణ స్టూడెంట్ పరిషత్ (టీఎస్పీ) ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని టీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ యాదవ్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశోక్‌యాదవ్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పెరిగిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. ఈ సభకు విద్యార్థులుహాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్పీ నాయకులు వడ్డె గణేశ్, వెంపటి సురేశ్, నూకల మధు, కేశబోయిన మురళి, బెబ్బిలి మహేశ్, బీరవెల్లి తరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

బోయిన్‌పల్లిలోని ది బ్రిలియంట్ టాలెంట్ స్కూల్ 26వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ ఎస్.ఎన్ రెడ్డి,దుర్గారెడ్డి,ప్రిన్సిపాల్ మీనా తదితరులు పాల్గొన్నారు. – బొల్లారం,మార్చి 4

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డితో కలిసి డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, మార్చి 4 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ మల్లికార్జుననగర్, తురాబ్‌నగర్‌లలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో నూతన డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే అధిక నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్‌రావు, ఏఈ మాజిద్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం బలోపేతానికి ప్రణాళిక విడుదల చేయాలి

ప్రొఫెసర్ కోదండరామ్

చిక్కడపల్లి, మార్చి 4 : ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికను విడుదల చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ)రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోదండరామ్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి పేద విద్యార్థులకు శారీరకంగా మానసికంగా బలంగా తయారు చేయాలన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేశ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ ప్రజాస్వామ్య వేదిక నాయకుడు ప్రొఫెసర్ వినాయక్ డి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కొండ నాగేశ్వరరావు, పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, ఏఐడీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్, గ్యార నరేశ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL CHIEF JUDGE : CITY CIVIL COURT : AT SECUNDERABAD.
M.H.O.P.No.3 of 2024

BETWEEN:
Ruth Kodhand @ Ruth Xavier
W/o Harry Judge Xavier,
R/o Flat No.004, K.N.Yadav Apartment,
H.No.2-7-29 to 32, Sikh Village,
Secunderabad and another.
... Applicants

And

All concerned
To
All concerned

The applicant 1 had filed the above M.H.O.P.No.3 of 2024, to declaring the Applicant No.1 as the Guardian of Applicant No.2 (Roch Kodhand S/o Late. P.Kodhand Ramaiah). The Hon'ble Court was pleased to order notice by way of publication for your appearance in the said M.H.O.P. and the matter is posted on 01-04-2024 at 10.30 A.M. Hence you